తెలంగాణ **TELANGANA MUCHATLU**

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

# ముచ్చట్లు

ఎడిటర్ : బొల్లిపాక రాజేష్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 272 సోమవారం 23- 02 - 2025 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in


# దేశం గుండె




## వాళ్ల కోసం కొంటుకుంటోంది

ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల చిరకాల వాంఛ శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్(%ూాదీజ%) ప్రాజెక్టు. ఆరు నియోజకవర్గాల్లో 3 లక్షలకు పైగా ఎకరాలకు సాగునీరు.. 516 ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు తాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు.. నాలుగు దశాబ్దాల కాలంగా ముందుకు సాగడం లేదు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్ పనులను పూర్తి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఫుల్ ఫోకస్ పెట్టింది. దీంతో సుమారు ఐదేళ్ల తర్వాత టన్నెల్ పనులు ఇటీవల తిరిగి ప్రారంభమయ్యాయి. అంతలోనే అనుకోని ప్రమాదం జరిగింది.. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్%ౌ%. బయట నుంచి చూస్తేనే చీకటి గుయ్యారం. ఇక 14 కిలోమీటర్ల లోపలకు వెళితే ఎలా ఉంటుందో ఊహించుకోండి. అక్కడ చిక్కుకుపోతే, బయటకు వచ్చే మార్గం కనిపించకపోతే%ౌ%అసలు ఊహించుకోవడానికి కూడా సాధ్యం కాదు. కాని కొన్ని గంటల నుంచి ఆశకు శ్వాసకు మధ్య ఎనిమిది మంది ఊగిసలాడుతున్నాయి. వాళ్లను క్షేమంగా బయటకు తెచ్చేందుకు సహాయక బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నల్గొండ జిల్లాకు నీటిని తరలించే ప్రాంతం పూర్తిగా నల్లమల అటవీ ప్రాంతం. పర్యావరణ నిబంధనల మేరకు ఓపెన్ కాలువ తవ్వి పనులు చేయాలంటే కష్టమైన పని. అందుకే టన్నెల్ ద్వారా నీటిని తరలించాని

2లో

# ఇక కిక్కే కిక్కు..

## తెలంగాణలో కొత్త లిక్కర్ బ్రాండ్లకు ఆహ్వానం



తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. మద్యం బ్రాండ్ల కొత్త విధానానికి ఆమోదం తెలిపింది. ఈ మేరకు తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్) కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. దీనికోసం రేవంత్ ప్రభుత్వం.. అదేశించిన రీతిలో కొత్త కంపెనీల మద్యం బ్రాండ్లకు అనుమతులు ఇవ్వనున్నారు. రాష్ట్రంలో రిజిస్టర్ కాని కొత్త సప్లయర్స్ నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీర్ కంపెనీలకు అవకాశం లభించనుంది.. అయితే.. అనుమతులకు ముందు నాణ్యత, ప్రమాణాలపై సెల్ఫ్ సర్టిఫికేషన్ తీసుకోనుంది. ఆయా కంపెనీలు.. ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి ఆరోపణలు లేవని తెలుపుతూ దరఖాస్తుతో పాటు సెల్ఫ్ సర్టిఫికేషన్ జతపరచాలని టీజీబీసీఎల్ ప్రకటనలో తెలిపింది.అయితే.. నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన తర్వాతే కొత్త కంపెనీలకు అనుమతులు ఇవ్వనున్నారు. ఇదిలాఉంటే.. గతంలో తెలంగాణలో పలు కొత్త కంపెనీలు తమ ఉత్పత్తులను అమ్మకోవడానికి టీజీ బీసీఎల్అనుమతులు ఇవ్వడం జరిగింది. అనుమతులు పొందిన సోమ్ డిస్టిలరీస్ పై పలు ఆరోపణలు రావడంతో ఈ కొత్త విధానానికి ప్రభుత్వం నాంది పలికింది. సోమ్ డిస్టిలరీస్ పై వచ్చిన ఆరోపణలతో రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిన కొత్త బ్రాండ్లను నిలిపివేసిన విషయం తెలిసిందే. కొత్తగా అనుమతులను ఆహ్వానించే ముందు బహిరంగ ప్రకటనలు ఇవ్వాలని ప్రభుత్వం టీజీబీసీఎల్ ను ఆదేశించింది. ఈ మేరకు బెవరీస్ కార్పోరేషన్ తెలంగాణలో టీజీబీసీఎల్ నందు రిజిస్టర్ కాని కొత్త సప్లయిర్స్ కు అనుమతులు ఇవ్వడానికి ప్రకటన జారీ చేసింది. కొత్త కంపెనీల నుంచి వచ్చిన దరఖాస్తులను పది రోజుల పాటు ఆన్‌లైన్‌లో పెట్టాలని నిర్ణయం తీసుకుంది. దరఖాస్తులపై వచ్చె అభ్యంతరాలపై విచారణ జరిపి అనుమతులపై నిర్ణయం తీసుకోనున్నారు. టీజీబీసీఎల్ లో రిజిస్టర్ కాబడి, సరఫరా చేస్తున్న సప్లయిర్స్ ప్రస్తుతం ఉన్న పద్దతుల్లోనే కొత్త బ్రాండ్లకు దరఖాస్తు చేసుకోవచ్చు.. తెలంగాణ బెవరీస్ కార్పోరేషన్ ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ.. కొత్త మద్యం బ్రాండ్లపై నిర్ణయం తీసుకోనున్నారు.

# ఊబకాయంపై

## ప్రధాని మోదీ ఆందోళన



ఊబకాయం సమస్యపై అంతా దృష్టి పెట్టాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. అనేక ఆరోగ్య సమస్యలకు ఊబకాయం కారణమవుతోందని తెలిపారు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యను అధిగమించవచ్చంటూ పేర్కొన్నారు. దేశంలో తలెత్తుతున్న తీవ్రమైన ఆరోగ్య సమస్య ఊబకాయం (స్థూలకాయం) అని.. దీనిపై ఇప్పటినుంచి అందరూ దృష్టిసారించాలని ప్రధాని మోదీ సూచించారు. దీనికోసం ప్రతి నెల వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించాలని.. వంట నూనె కొనుగోలు చేసే సమయంలో 10 శాతం తక్కువగా కొనుగోలు చేయాలని మోదీ సూచించారు. ఆల్ ఇండియా రేడియో నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' (%మీుఅఅ ఖఱ దీుఫ్ 11్రిష్ట జుజూఅంశీఎవ%) తాజా ఎపిసోడ్‌లో.. ప్రధాని మోదీ ఊబకాయం గురించి ప్రత్యేకంగా మాట్లాడారు.. ఈ సందర్భంగా ఒక

2లో

# కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ నమ్మడం లేదు:




ఆదిలాబాద్, ఫిబ్రవరి 23: పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ నమ్మడం లేదని చెప్పారు. ఏ ఎన్నికలు జరిగినా.. కాంగ్రెస్ పార్టీకి వచ్చేది మాత్రం గాడిద గుడ్డేనని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సోనియా గాంధీ సంతకంతో ఇంటింటి ప్రచారం చేసి ఓట్లు వేయించుకొని ప్రజల్ని ఆ పార్టీ నేతలు మోసం చేశారని ఆరోపించారు. ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని చెప్పారు.గత రెండు ప్రభుత్వాలు రూ. 9 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని విమర్శించారు. మన తెలంగాణలో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే.. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఒక సారి గెలిచిన రాష్ట్రంలో మళ్లీ ఆ పార్టీ గెలవడం లేదని ఎద్దేవా

2లో

# మూడో తరగతి విద్యార్థిపై ఉపాధ్యాయుడి దాష్టీకం

హైదరాబాద్, ఫిబ్రవరి 23: ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిపై ఉపాధ్యాయుడు దాష్టీకానికి పాల్పడ్డాడు. విద్యార్థిపై సదరు ఉపాధ్యాయుడు విచక్షణరహితంగా దాడి చేశాడు. దీంతో విద్యార్థి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఈ దారుణమైన ఘటన మియాపూర్‌లోని మదీనగూడ ప్రభుత్వ



# పాకిస్తాన్‌పై టీమిండియా ఘన విజయం!



దుబాయ్ వేదికగా జరిగిన అత్యంత ఆసక్తికర మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై టీమిండియా ఘన విజయం సాధించింది. ఆరు వికెట్ల తేడాతో పాకిస్తాన్‌ను ఓడించింది. చాలా రోజుల తర్వాత కింగ్ కోహ్లీ (100) మళ్లీ ముందుండి ఛేజింగ్‌ను విజయవంతంగా పూర్తి చేశాడు. అద్భుతమైన సెంచరీ సాధించాడు. అతడికి శ్రేయస్ అయ్యర్ (56), శుభ్‌మన్ గిల్ (46) సహకరించారు. రోహిత్ శర్మ (20), హార్దిక్ (8) త్వరగానే అవుట్ అయ్యారు. కోహ్లీ, గిల్, శ్రేయస్ పిచ్‌ను పూర్తిగా అర్థం చేసుకుని పరుగులు రాబట్టారు.కోహ్లీ, శ్రేయస్ పాక్ బౌలర్లకు ఎలాంటి అవకాశమూ ఇవ్వకుండా చక్కటి సమన్వయంతో ఆడారు. ముఖ్యంగా కోహ్లీ చాలా రోజుల తర్వాత తన ట్రేడ్ మార్క్ షాట్లతో అలరించాడు. అద్భుతమైన కవర్‌డ్రైవ్‌లతో ఎంతో ఆత్మవిశ్వాసంగా ఆడాడు. పాక్ ఫీల్డర్లు క్యాచ్ వదిలేయడం కూడా కోహ్లీకి కలిసి వచ్చింది. మరోవైపు శ్రేయస్ కూడా సాధికారికంగా

2లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక


# దేశం గుండె వాళ్ల కోసం కొంటుకుంటోంది

నిర్ణయించారు. ఆయకట్టుకు సాగునీటిని మళ్లించేందుకు నిర్మిస్తున్న ఎస్ఎల్బీసీ సొరంగం దేశంలోనే అతి పెద్దది. ఈ టన్నెల్ నాగర్ కర్నూలు జిల్లాలోని అమ్రాబాద్ మండలం దోమలపెంట దగ్గర మొదలై.. అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి దగ్గర పూర్తవుతుంది.శ్రీశైలం నీటిమట్టం 826 అడుగుల నుంచి నీటిని మళ్లించేలా.. నాలుగువేల క్యూసెక్కుల సామర్థ్యంతో 43.93 కిలో మీటర్ల దూరం టన్నెల్ బోరింగ్ మిషన్‌తో సొరంగం తవ్వుతున్నారు. దీనిద్వారా వచ్చిన నీటిని డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో నింపాలి. శ్రీశైలం వైపు నుంచి చేపట్టిన ఇన్‌లైట్ సొరంగం 13.97 కిలోమీటర్ల తవ్వకం పని పూర్తయింది. నీళ్లు బయటకు వచ్చే ఔట్‌లెట్ వైపు నుంచి 20.4 కి.మీ. దూరం తవ్వారు. మొత్తమ్మీద మరో 9.6 కి.మీ. మేర సొరంగం ఇంకా తవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా సొరంగం 14వ కిలోమీటర్ దగ్గర ప్రమాదం జరిగింది.ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్‌లో భాగంగా డిండి రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు నీటిని తరలించేందుకు.. 7.130 కిలోమీటర్ల మేర మరో సొరంగం కూడా చేపట్టారు. ఈ రెండో సొరంగమార్గం ఇప్పటికే తవ్వకం పూర్తయ్యింది. ఇది నల్లగొండ జిల్లా చందంపేట మండల తెల్‌దేవరపల్లి నుంచి నేరెడుగొమ్ము వరకు ఉంది. టీబీఎంతో చేపట్టిన ఈ ప్రధాన సొరంగం పనులే పూర్తి కావాల్సి ఉంది. త్వరలోనే ఇవి పూర్తవుతాయని భావిస్తున్న తరుణంలో జరిగిన ఈ ప్రమాదం.. ప్రాజెక్ట్‌ను మరింత ఆలస్యం చేస్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల తాగు, సాగు నీటి అవసరాలకు కోసం నిర్మిస్తున్న %ూాదీజ% టన్నెల్‌లో ప్రమాదం చోటుచేసుకుంది. కేంద్ర, రాష్ట్ర సహాయక బృందాలతో రెస్క్యూ ఆపరేషన్ నాన్‌స్టాప్‌గా కొనసాగుతూనే ఉంది. నరకానికి నకలు లాంటి ఆ ప్రాంతంలో ఎనిమిదిమంది చిక్కుకుపోయారు.

# కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ నమ్మడం లేదు:

చశారు. నిజమైన మార్పు తెలంగాణలో రాలేదని విమర్శించారు.తెలంగాణలో పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు మార్చి 27వ తేదీన జరగనున్నాయి. వీటి ఫలితాలు మార్చి 3వ తేదీన వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ తమ అభ్యర్థులను బరిలో నిలిపాయి. అయితే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు రంగంలోకి దిగలేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ.. బీజేపీ అభ్యర్థులకు మద్దతు ఇస్తుందంటూ కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుంటే.. కాదు కాదు.. బీఆర్ఎస్ పార్టీ.. కాంగ్రెస్ పార్టీ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇస్తుందంటూ బీజేపీ నేతలు విమర్శలు ప్రతి విమర్శలు చేసుకొంటున్నారు. అలాంటి వేళ ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి.

# సమాజ వికాసానికి సాహిత్యం దోహదం చేస్తుంది

- ఉదయసాహితి రాష్ట్ర గౌరవాధ్యక్షులు దాస్యం సేనాధిపతి
- కవులకు కవితా భూషణ, కవితా విభూషణ, సహస్ర కవితా స్ఫూర్తి అవార్డుల ప్రధానం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
సమాజ వికాసానికి సాహిత్యం దోహదం చేస్తుందని ఉదయ సాహితి తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ప్రముఖ కవి, రచయిత దాస్యం సేనాధిపతి పేర్కొన్నారు. ఖమ్మంలోని బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో ఉదయసాహితి(సాహిత్య వికాస వేదిక) తెలంగాణ రాష్ట్ర సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. సంస్థ రాష్ట్ర అధ్యక్షులు శ్రీదాస్యం లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో దాస్యం సేనాధిపతి ప్రసంగించారు. సమాజ మార్పును కోరే రచనలు రావాలన్నారు. అందుకు ఉదయ సాహితి వేదికగా నిలిచిందన్నారు. అనంతరం నగునూరి రాజన్న కలం నుండి జాలువారిన వెలుగు పూలు(హైకూలు) పుస్తకాన్ని, యుగ్రాబత్తిన మునీంద్ర రాసిన 'కలల కావడి' కవితా సంపుటిని అతిథులు ఆవిష్కరించారు. తొలుత ముఖ్య అతిథి భోగోజు ఉపేందర్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వురిమళ్ల సునంద కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. వైభవంగా నేటి కవిత 5వ ఆత్మీయ సమ్మేళనం ఉదయసాహితి సంస్థ అంతర్జాల వేదికగా నిర్వహిస్తున్న నేటి కవిత ఐదవ ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నేటికవిత సమూహ సభ్యులు ఈ సమ్మేళనానికి హాజరయ్యారు. వీరిలో అర్హులైన కవులకు కవితా భూషణ, కవితా విభూషణ, సహస్ర కవితా స్ఫూర్తి అవార్డులను ప్రదానం చేశారు. కవులంతా తమ సాహిత్య ప్రస్తానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రులు వెంకటలక్ష్మీ, బత్తిన గీతాకుమారి, అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్, ప్రముఖ రచయిత్రి తాళ్లూరి లక్ష్మీ, ఉదయ సాహితీ సభ్యులు రమాదేవి కులకర్ణి, మూర్తి శ్రీదేవి, తులసి వెంకటరమణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఊబకాయంపై ప్రధాని మోదీ ఆందోళన

పరిశోధనను ఉదహరించారు.. నేడు ప్రతి ఎనిమిది మందిలో ఒకరు ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారని, గత కొన్ని సంవత్సరాలుగా ఇటువంటి కేసులు రెట్టింపు అయ్యాయని అన్నారు. "పిల్లలలో ఊబకాయం సమస్య నాలుగు రెట్లు పెరగడం మరింత ఆందోళన కలిగించే విషయం" అని ఆయన అన్నారు. %ఔెూ% డేటా ప్రకారం, 2022లో, ప్రపంచవ్యాప్తంగా 250 మిలియన్లకు పైగా ప్రజలు ఊబకాయంతో బాధపడుతున్నారని.. వివరించారు. ఈ క్రమంలో ప్రతి నెలా ఆహారంలో 10 శాతం తక్కువ నూనెను ఉపయోగించాలని సూచించారు. ఇది సవాలుగా తీసుకోవాలని సూచించారు. అలా చేయడం ద్వారా.. వారు మరో 10 మందికి ఇలాంటి సవాలు విసరగలరంటూ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఒలింపిక్ బంగారు పతక విజేత నీరజ్ చోప్రా, బాక్సింగ్ క్రీడాకారిణి నిఖత్ జరీన్ సహా మరికొందరు ప్రముఖుల ఆడియో సందేశాలను కూడా ప్రధానమంత్రి వినిపించారు.. ఊబకాయాన్ని తగ్గించడానికి లేదా నివారించడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలను కోరారు."ఆహారంలో నూనెను తక్కువగా ఉపయోగించడం.. ఊబకాయంతో పోరాడటం అనేది కేవలం వ్యక్తిగత ఎంపిక మాత్రమే కాదు.. కుటుంబం పట్ల మన బాధ్యత కూడా" అని ప్రధాని మోదీ అన్నారు. ఆహారంలో నూనెను అధికంగా వాడటం వల్ల గుండె జబ్బులు, మధుమేహం, అధిక ఒత్తిడి వంటి అనేక వ్యాధులు వస్తాయి. మన ఆహారపు అలవాట్లలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా, మన భవిష్యత్తును బలంగా, ఆరోగ్యంగా, వ్యాధి రహితంగా మార్చుకోవచ్చు%ూ% అంటూ మోదీ సూచించారు. కార్బోహైడ్రేట్ల వాడకాన్ని తగ్గించండి.. దేశంలోని ప్రఖ్యాత డాక్టర్ దేవి శెట్టి మాట్లాడుతూ.. దేశంలోని తీవ్రమైన ఆరోగ్య సమస్యలలో స్థూలకాయం ఒకటి. భారతదేశ యువత కూడా ఇప్పుడు దీనికి బలైపోతున్నారు. దీని వెనుక ప్రధాన కారణం ఒకరి జీవనశైలిలో చెడు ఆహారపు అలవాట్లను చేర్చడమేనని ఆయన అన్నారు. కార్బోహైడ్రేట్లను అధికంగా తీసుకోవడం వల్ల ఊబకాయం వస్తుందని ఆయన అన్నారు. మీ ఆహారంలో బియ్యం, బ్రెడ్, చక్కెరను అధిక మొత్తంలో తీసుకోవడం.. దీనితో పాటు, ఆహారంలో అధిక నూనె వాడటం వల్ల కూడా ఊబకాయం సమస్య వస్తుంది. దీని వల్ల గుండె జబ్బులు, బిపి, ఫ్యాటీ లివర్ వంటి తీవ్రమైన వ్యాధులు తలెత్తుతాయి. దీనికోసం, అందరు యువత తమ ఆహారాన్ని నియంత్రించుకోవాలి.. ప్రతిరోజూ వ్యాయామం చేయాలి.. అని సూచించారు.

# పాకిస్తాన్‌పై టీమిండియా ఘన విజయం!

ఆడాడు. అనవసర షాట్లు కొట్టకుండా సమయోచితంగా రాణించాడు. 56 పరుగులు చేసి చివర్లో అవుట్ అయ్యాడు. పాక్ బౌలర్లు పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. దీంతో భారత్ 42.3 ఓవర్లలోనే పాకిస్తాన్ నిర్దేశించిన టార్గెట్‌ను చేరుకుంది. అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్తాన్ 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ రిజ్వాన్ (77 బంతుల్లో 46), షకీల్ (76 బంతుల్లో 62) చెప్పుకోదగ్గ స్కోర్లు సాధించారు. కుల్‌దీప్ మూడు వికెట్లు పడగొట్టాడు. హార్దిక్ పాండ్యా రెండు వికెట్లు దక్కించుకున్నారు. హర్షిత్ రాణా, జడేజా, అక్షర్ పటేల్ ఒక్కో వికెట్ పడగొట్టారు. అక్షర్ పటేల్ అద్భుత ఫీల్డింగ్ చేసి ఇద్దరిని రనౌట్ చేశాడు. ఈ టోర్నీలో భారత్ తన తర్వాతి మ్యాచ్‌ను న్యూజిలాండ్‌తో మార్చి 2వ తేదీన ఆడబోతోంది.

# సామినేని నాగమణికి నివాళుర్పించిన మాజీ ఎంపీ నామ

## - మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ ను పరామర్శించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ముదిగొండ మండల మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సామినేని హరిప్రసాద్ సతీమణి సామినేని నాగమణి శనివారం నాడు మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం నాడు ముదిగొండ మండలం, మేడేపల్లి గ్రామంలో సామినేని హరిప్రసాద్ స్వగృహానికి వెళ్లి సామినేని నాగమణి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం హరిప్రసాద్ తో మాట్లాడి పరామర్శించారు. నాగమణి అకాల మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నామ వెంట బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, మోరాంపూడి ప్రసాద్ రావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వర రావు తో పాటు ముదిగొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్



నాయకులు పోట్ల వెంకటప్రసాద్, బంక మల్లయ్య యాదవ్, ధనీయాకుల వీరాస్వామి, కోటి అనంత రాములు, తోటమళ్ళగురు మూర్తి, మల్లెపల్లి శంకర్, కొత్తపల్లి నాగార్జున, వీరబాబు, కొమ్మూరి రమేష్, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# రాత్రికి రాత్రే పట్టా భూమి అక్రమ రిజిస్ట్రేషన్..?

- పాస్ బుక్ ఉంది ఆపై కోర్టు ఆర్డర్ ఉంది అయినా అధికారులు అడ్డదారిలో రిజిస్ట్రేషన్..?
- అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డాగా ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయం
- విలేకరుల సమావేశంలో గోడు వెళ్లబోసుకున్న బాధితులు




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమికి పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి బంధువులకు కౌలుకి ఇస్తే అడ్డదారిలో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి రియల్ ఎస్టేట్ వ్యాపారికి ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేయించారని ఖమ్మం రూరల్ మండలం ఆర్ఎంపిల గ్రామానికి చెందిన పావురాల కృష్ణ, భార్య శ్రీదేవి ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆరెంపల గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 169/ఇ/5 లో గల 1:26 ఎకరాల భూమిని తండ్రి వారసత్వంగా పొందానని తెలిపాడు. అట్టి భూమిని బంధువులైన బొడ్డు వెంకమ్మ ఆమె కొడుకు నాగేశ్వరావులకు కౌలుకి ఇచ్చామన్నారు. మేము జీవనోపాధికై వెళ్లి పాల్వంచలో ఉంటున్నామన్నారు. అదే అదునుగా చూసి 18 కుంటల భూమిని బొడ్డు వెంకమ్మ అక్రమ పద్దతిలో రిజిస్ట్రేషన్ చేయించుకొని మిగతా 1:08 కుంటల భూమిని కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారి జాడా దుర్గాప్రసాద్ కు ఖమ్మం రూరల్ తహసీల్దార్, ఆర్ఐ ఫిబ్రవరి 6, 2025న రాత్రికి రాత్రే ఉన్న సర్వే నెంబర్ కు బై నెంబర్ తో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. ఈ వ్యవహారం ముందే తెలిసి కోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్స్ ను తీసుకువచ్చి తహశీల్దార్, ఆర్ఐ లకు వాట్సాప్ ద్వారా, స్వయంగా ఇచ్చినా రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన తీరును తహసీల్దార్ ను అడిగిన సందర్భంలో పరుష పదజాలంతో దూషించాడని ఆరోపించారు. ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు విచారణ చేసి కోర్టు ఆదేశాలను పాటించని ఖమ్మం రూరల్ తహసిల్దార్ పై చర్యలు తీసుకొని మా భూమిని మాకు అప్పగించాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో పావురాల శ్రీనివాస్, పావురాల నాగమణి, పావురాల రమేష్ పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# జిల్లాలో ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్షలు


## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** గురుకుల పాఠశాలలో ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు... 2025- 26 విద్యసంవత్సరానికి 6వతరగతిలో గురుకుల ప్రవేశాల్లో ప్రవేశం కొరకు 5వతరగతి విద్యార్థులకు నేడే ఆదివారం ప్రవేశ పోటీ పరీక్షలు నిర్వహించారు. వనపర్తి జిల్లాలు మొత్తం 5047 విద్యార్థులు ప్రవేశపరీక్ష కు హాజరు కావాల్సి ఉండగా(9) పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. నేడే జరిగిన పరీక్షకు 4904 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అవ్వగా 143 మంది గైరాజరు అయ్యారు. 97. 17% శాతం విద్యార్థులు పరీక్ష రాశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట లోని గురుకుల పాఠశాల నాగవరం తాండవద్ద. అనూస్ జూనియర్



కళాశాలను సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు కల్పించిన వసతులను పరిశీలించారు చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. మర్రికుంట గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తది తరులు ఉన్నరు..

# నూతన వధూవరులకు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆశీర్వాదం



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి కుమార్తె వివాహానికి, కోదాడలో జరిగిన మైసా శంకర్ కుమారుని వివాహానికి హాజరయ్యారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించి ఆర్థికంగా ఎదగాలి

## -బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ దయాకర్





**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించి స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని పెద్దమందడి మండల మాజీ ఎంపీపీ దయాకర్ అన్నారు. ఆదివారం మహబూబ్నగర్ జిల్లా అడ్డాకుల మండలం బలిద్ పల్లి గ్రామానికి చెందిన రిపోర్టర్ వెంకటేశ్వర్లు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాపార సముదాయ ప్రారంభోత్సవ పూజలో పాల్గొన్నారు. స్థానిక నాయకులతో కలిసి ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... యువత స్వయం ఉ పాధి పై దృష్టి సారించి, ప్రైవేటు రంగంలలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.నా మిత్రుడు(క్లాస్ మేట్స్) రిపోర్టర్ వెంకటేశ్వర్లు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మాజీ ఎంపీపీ దయాకర్ తెలిపారు. ప్రారంభోత్సవ పూజా కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ పెద్దలకు, మిత్రులకు, తోటి పాత్రికేయులకు వెంకటేశ్వర్లు శాలువాతో సత్కరించి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దయాకర్, మండల అధ్యక్షుడు వేణు యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవరాజ్,మాజీ ఎంపీటీసీ వెంకట్రాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, శ్రీధర్, ప్రవీణ్, అంజి, ఆంజనేయులు, నరసింహ, మహేష్ ,శ్రీనివాస్ ,చంద్రయ్య, కరాటే కురుమూర్తి, పాత్రికేయులు బండి రాజు, యాదయ్య సాగర్, అశోక్ కుమార్, తిరుపతయ్య, బాజా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** తిరుమలాయపాలెం మండలం, గోపాలపురం వాస్తవ్యులు వున్నాం రత్నాకర్(లేటు)-ఉమ దంపతుల కుమార్తె త్రివేణి  వివాహం, నేలకొండపల్లి మండల వాస్తవ్యులు పారుపల్లి మల్లికార్జునరావు-పద్మల కుమారుడు ఫణి చందుతో శనివారం రాత్రి ఖమ్మం కార్పొరేషన్ నాయుడుపేట క్రాస్ రోడ్ లోని పివిఆర్ గార్డెన్స్ లో వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ముస్లిం సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ప్రారంభిస్తాం

## -ముస్లిం జాయింట్ యాక్షన్ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ఖమ్మం రూరల్ అండ్ ఏదులాపురం మున్సిపాలిటీ సమీపంలోని గ్రామాల మైనారిటీ సంఘ సభ్యుల సమావేశం మరియు నూతన మైనారిటీ కమిటీ ల ఏర్పాటు చేయుటకు ముందంతస్తు ప్రణాళికగా ఒక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు ఖమ్మం రూరల్ మైనారిటీ పెద్దలు మహమ్మద్ గౌస్ పాషా ముఖ్య అతిథిగా విచ్చేసినారు దీనితో పాటుగా తదితర గ్రామాల ముఖ్యులు కూడా ఈ సమావేశంలో హాజరు కావడం జరిగింది అలాగే ఈ కమిటీ నిర్వాహణ ముఖ్య ఉద్దేశం ఏమనగా అన్ని గ్రామాల ప్రజలను అన్ని రాజకీయ పార్టీల కతీతంగా ఒక జేఏసీ సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం ఈ సంఘం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రస్తుతం ఈ సమావేశానికి కొన్ని గ్రామాల వరకు మాత్రమే విచ్చేసి ఉన్నారు గ్రామాల వారిని కూడా ప్రత్యేకంగా ఆహ్వానించి అందరినీ కలిపి ఒక జేఏసీగా ఒక కమిటీని తదుపరి నిర్వహించుకునే మీటింగ్లో ఎన్నుకోవడం జరుగుతుంది కావున తర్వాత జరగబోయే



కమిటీ ఎన్నిక కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఖమ్మం రూరల్ ఎదలాపురం మునిసిపాలిటీ మైనారిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము. ఈ సమావేశంలో ముఖ్యంగా వారి డిమాండ్లు కబరస్టన్  స్థలం ఏర్పాటు చేయటం, రూరల్ మండలంలో షాదీఖానా ఏర్పాటు చేయటం, పిల్లల చదువు కోసం మదర్స స్థలం మంజూరు చేయటం, తదితర అంశాలు ఉన్నాయని గౌస్ పాషా ఒక ప్రకటనలో తమ డిమాండ్లు నెరవేరాకపోతే ఉద్యమం ప్రారంభిస్తామని ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నజీరుద్దీన్ ,షరీఫ్, ఉస్మాన్, జావిద్, రఫీ తదితరులు పాల్గొన్నారు

# రాంపూర్ లో  భారీగా గంజాయి పట్టివేత

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:** ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని  రాంపూర్ ఇండస్ట్రియల్ ప్రాంతంలో ఆదివారం ఎస్సై ఎస్ కె జానీ పాషా సిబ్బందితో కలిసి వాహన తనఖీలు నిర్వహిస్తుండగా, ఒక వ్యక్తి అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించాడు. అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా, అతని వద్ద ఉన్న రెండు సంచుల్లో ఎండు గంజాయి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. రెవెన్యూ శాఖ అధికారుల సమక్షంలో సంచులను తెరిచి పరీక్షించగా, 15.61 కిలోల బరువుగల గంజాయి బయటపడింది. దీని విలువ సుమారు రూ. 7,80,500 గా అంచనా వేసారు.పట్టుబడ్డ వ్యక్తి అంకిత్, ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజాబాద్‌కు చెందినవాడని వెల్లడైంది. అధిక డబ్బు సంపాదన లక్ష్యంగా విశాఖపట్నం నుంచి గంజాయి తీసుకువచ్చి, కొంత రాంపూర్ ఇండస్ట్రియల్ ప్రాంతంలో విక్రయించాలని వచ్చానని అతను చెప్పాడు. ఈ ఘటనపై ధర్మసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# ఘనంగా జియాపల్లి బద్రి అన్న జన్మదిన వేడుకలు



**తెలంగాణ ముచ్చట్లు :** మేడ్చల్ జిల్లా, మున్సిపల్ పరిధిలోని స్టేట్ బ్యాంక్ వెనకాల జీయపల్లి బద్రి అన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేయించడం జరిగింది.

బద్రి మాట్లాడుతూ పుట్టినరోజు విచ్చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ, ఆపదలో ఉన్న వారిని అన్నివేళలా ఆదుకుంటానని నాకు తోచిన సాయం నేను చేస్తానని అన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల ముగింపు కార్యక్రమంలో నాయకులు





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
కామేపల్లి మండల కేంద్రం లోని రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలో గల కమాన్ కుంట వద్ద సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఘనంగా ముగిశాయి. లంబాడ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంతు సేవాలాల్ మహారాజ్ యొక్క మార్గం నేటి సమాజానికి ఆదర్శమని, చిన్నతనం నుండి ధర్మంతో ప్రవర్తించడం, మూడవిశ్వాసాలను, హింసను వ్యతిరేకించడం, తప్పు చేస్తే ఎలాంటి వారినైనా ఎదిరించాలని నిరూపించి తన దైవభక్తితో

సాక్షాత్తు దేవతను ప్రసన్నం చేసుకోవడం, చాలా గొప్ప విషయమని, బాల్యంలో ఎన్ని అవమానాలు కష్టాలు ఎదురైనప్పటికీ, తన జాతి కోసం అహర్నిశలు పోరాటం చేసిన మహా వ్యక్తి అని, అందుకే మనమంతా ఈరోజు సంతు సేవాలాల్ మహారాజ్ ను దాదాపు మూడు శతాబ్దాలు అయినప్పటికీ ఈనాటి వరకు కూడా ఒక దైవంగా భావించి వేడుకలు జరుపుకుంటున్నామని సంతోషం వ్యక్తపరిచారు. సేవాలాల్ మహారాజ్ ఆలయానికి స్థలాన్ని దానం ఇచ్చిన దాత వీరబోయిన మదార్ దంపతులను అభినందించారు

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్ మాజీ ఎంపీపీ మాలోత్ సరిరామ్ నాయక్, గుజ్జర్లపూడి రాంబాబు, బానోత్ సుజాత, అజ్మీర సుశీల భాయ్ కార్యక్రమ నిర్వాహకులు ఆంగోత్ రమేష్ సాధు, జరపల రామారావు అజ్మీర రాందాస్ భూక్య శ్రీను అజ్మీర హరి బాదావత్ శ్రీను అజ్మీర రాజు భూక్యా సుమన్, అజ్మీర్ అర్జున్ అజ్మీర్ బన్సీ, అజ్మీర లక్ష్మణ్ రమేష్ అజ్మీర బద్రు, పూజారులు గుగులోతు బిచ్చ మరియు లంబాడ గిరిజన సంఘం నాయకులు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## నియోజకవర్గ అభివృద్ధే మా పరామవాది

### – రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శినివారం వనపర్తి జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. దానిలో భాగమే గోపాల్ పేట్ మండలం పోల్కే పహాడ్ గ్రామ శివారులో మార్కెట్ యార్డ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసే సందర్భంలో మంత్రిని గోపాల్ పేట్ మండల కేంద్రంలో నిర్మించాలని కోరడం జరిగింది.

దానిని స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధిని అడ్డుకుంటున్నారు అని సోషల్ మీడియాలో మాట్లాడటం సరికాదని చిన్నారెడ్డి హెచ్చరించారు.గోపాల్ పేట్ మండల కేంద్రంలో 471/13 సర్వే నెంబర్ లో 78 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని దానిలో మార్కెట్ యార్డ్ నిర్మాణం చేయాలని కోరడం జరిగింది అని అన్నారు. మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నిర్మాణం చేస్తే రైతాంగానికి, హమాలి వారికి, రవాణా సౌకర్యానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని మండల కేంద్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఒకే ఒక్క నాయకుని కోసం కొండల మధ్య మార్కెట్ యార్డ్ నిర్మాణం చేస్తే రవాణాకు, విద్యుత్ సౌకర్యానికి, త్రాగునీరుకు ఇబ్బందులు కలుగుతాయని అన్నారు.తను పుట్టుకతో కాంగ్రెస్ అని చివరి శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని అన్నారు.వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బ్రతికించడానికి 46ఏళ్ల ఎంతో పనిచేశానని అన్నారు. ఎలక్షన్ లకు నాలుగు నెలల ముందు నువ్వు కాంగ్రెస్ లోకి వచ్చి నువ్వు కాంగ్రెస్కే ఏం పని చేసావో చెప్పు అన్నారు. పార్టీలు మారినా నీ గురించి రావుల, నిరంజన్ రెడ్డి ని అడుగు చెప్తారు. రాష్ట్రంలోనే మచ్చలేని నాయకుడుగా ఉన్న నాపైన ఆరోపణలు చేస్తే మాత్రం ఏ మాత్రం సహించేది లేదన్నారు.

బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ కార్యక్రమం చేయాలని ఆదేశించిన పెద్ద సంఖ్యలో చేశామని అన్నారు. ఎలక్షన్ ముందు 50వేల సభ్యత్వాలు నమోదు చేశామని, భారత్ జోడో యాత్రతో, వరంగల్ డిక్లరేషన్ తో, గ్రామ కమిటీలు వేసే సందర్భంలో నియోజకవర్గంలో ప్రతి ఇల్లు నాలుగు సార్లు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెంచానని అన్నారు. పిసిసి పిలుపు



మేరకు వనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం 75 కిలోమీటర్లు ఒకసారి 125 కిలోమీటర్లు ఒకసారి పాదయాత్ర చేశామని గుర్తు చేశారు. నా యొక్క ఎనిమిది ఎలక్షన్ లో పోటీచేసిన దానిలో ఈ ఎలక్షన్ కు కష్టపడినంతగా ఏ ఎలక్షన్ కు కష్టపడలేదని అన్నారు. పదేపదే ఎలక్షన్ సమయంలో నాకు పని చేయలేదని ఆరోపణలు చేయడం సరికాదని ఎలక్షన్ లో తన సొంత గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ వచ్చిందని, మున్ననూర్ గ్రామం మా అమ్మమ్మ వారిదని అక్కడ కూడా మాకు మంచి సంబంధాలు ఉన్నాయి అక్కడ కూడా కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ తగ్గలేదని గోపాల్ పేట్ మండల అధ్యక్షుడు గణేష్ గౌడ్ సొంత గ్రామం తాడిపత్రి లో కూడా మెజార్టీ తగ్గలేదని, గోపాల్ పేట్ మండలం కూడా కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ వచ్చిందని గుర్తు ఎన్నికల సమయంలో పెద్దమందడి మండలం లో మెగా రెడ్డి సతీమణి తో ప్రచారాలు చేశానని అక్కడ ప్రతి వారిని చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశానే తప్ప తప్పుగా ప్రచారం చేస్తే ఆధారాలతో రుజువు చేయాలని అన్నారు.

ఎన్నికల సమయంలో దేవరకద్ర నియోజకవర్గంలో, మక్తల్ నియోజకవర్గంలో తను విస్తృతంగా ప్రచారం చేసి పార్టీ గెలుపుకు కృషి చేశానని అన్నారు.

బిఆర్ఎస్ నాయకుడు నిరంజన్ రెడ్డి అహంబావి, అవినీతిపరుడు కాబట్టే తనకు ఇష్టం ఉండదని అన్నారు. తన తల్లి మరణిస్తే కూడా తనను పరామర్శించడానికి వెళ్లలేదని గుర్తు చేశారు.

నిరంజన్ రెడ్డి తో మాట్లాడుతున్నారని తప్పుడు ఆరోపణలు చేయొద్దని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై ప్రజావాణి బాధ్యతలు పెట్టిన అప్పటి నుంచి ఈరోజు వరకు నిబద్ధతతో, క్రమశిక్షణతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ ను పెంచుతున్నానని అన్నారు. వనపర్తి అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని తనపై తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని సూచించారు. లోకల్ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎక్కువ మొత్తంలో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. నిన్న మొన్న వచ్చిన నాయకుల చెప్పుడు మాటలు విని లేనిపోని ఆరోపణలు చేస్తే బాగుండదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ , జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొనడం జరిగింది.

## అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే మనకు స్ఫూర్తి - లవంగు రాకేష్



**తెలంగాణ ముచ్చట్లు :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్, ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 202వవారం నిత్య పూలమాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లవంగు రాకేష్ వంజరి (అధ్యక్షుడు, యువజన కాంగ్రెస్, మేడ్చల్ మున్సిపాలిటీ) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. రాకేష్ మాట్లాడుతూ 60 దేశాల రాజ్యాంగాలను చదివి భారతదేశ వర్ణ వ్యవస్థని కుల వ్యవస్థను దృష్టిలో పెట్టుకొని భారతదేశ స్థితిగతుల దృశ్య భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహా నేత భీంరావు రంజీ అంబెద్కర్ అని తెలియజేసారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంబెద్కర్ రాసిన ఆర్టికల్ 3 తోనే సాధ్యపడింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికి ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మేకల దాస్ (అంబేద్కర్ యువజన సంఘం), బండారి రాందాస్, కె నర్సిగరావు, భద్రి, తల్కా రాములు, పి.వెంకటేశ్వరరావు, పి.మహేష్, సి.ఆనంద్, సి. వికాస్ , జి. సచిన్ , ఇ. విష్ణు , బి. మధు, ప్రవీణ్, యాకేష్ మరియు తదితరులు పాల్గోనారు.

## మానవత్వం చాటుకున్న డాక్టర్ మట్టా దయానంద్





**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**
రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గారు పర్యటనలో భాగంగా ఆదివారం రాత్రి ప్రయాణం చేస్తున్నారు. ఈ సమయంలో మధ్య మార్గం లో సత్తుపల్లి సింగరేణి సమీపం నా రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు ప్రమాదంలో గాయపడిన సత్తుపల్లి మండలం,కిష్టారం గ్రామానికి చెందిన పాలకుర్తి శ్రీను గారిని గమనించి వెంటనే కారు దిగి వారి వద్దకు వెళ్లి తక్షణమే అంబులెన్సు పిలిపించి గాయపడిన వ్యక్తిని సత్తుపల్లి ప్రభుత్వ వైద్యాశాల కి తరలించారు. ప్రభుత్వ వైద్యాశాలలో గాయపడిన వ్యక్తికి డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గారు మెరుగైన వైద్యం అందజేశారు.

## తుంగతుర్తిలో లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

### 22 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

**తెలంగాణ ముచ్చట్లు :** వారంతా చిన్ననాటి స్నేహితులు ఒకే చోట 10వ తరగతి వరకు చదువుకున్నారు. అనంతరం చదువు పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరి కొంత మంది వ్యాపారం ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాలలో 2002-2003 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం తుంగతుర్తి మార్కండేయ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థిని, విద్యార్థులు అందరూ ఒకే చోట చేరడంతో సందడి నెలకొంది. ఇకనుండి టచ్ లో ఉండాలంటూ ఫోన్ నెంబర్లు తీసుకోవడంతో ఈ మధురస్మృతులను సెల్ ఫోన్ లో బంధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నజీరుద్దీన్, మల్లయ్య, గట్టు వెంకటేశ్వర్లు, కృష్ణయ్య,



బుర్ర శ్రీనివాస్ విద్యార్థులైన గుండగాని మధు, లింగంపల్లి మహేష్, కొమ్మనబోయిన మధుసూదన్, గుండగాని శ్రీశైలం, గుండ్ల సోమరాజ్, పొదిల సురేష్, ప్రవీణ్ కుమార్,సురేష్, కాసం నవీన్, చైతన్య, సంధ్యారాణి, మమతా, దీపిక,లావణ్య, తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273

# ధరల పెంపుదల కొరకు భారీ ర్యాలీ



**తెలంగాణ ముచ్చట్లు :** మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జెసిబి ఓనర్స్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు బొడిగె మైసయ్య గౌడ్ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ నుండి పోలీస్ స్టేషన్ చౌరస్తా వరకు జెసిబి లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బొడిగె మైసయ్య గౌడ్ మాట్లాడుతూ ధరల పెంపుదల కొరకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 35 జెసిబి లతో భారీ ర్యాలీ నిర్వహించామని, ఆయిల్, డిజిల్ ధరలు పెరగడంతో రోజంత పనిచేసినా గిట్టుబాటు అయ్యే పరిస్థితి లేక ఫైనాన్స్ నుండి అప్పులు తీసుకొని తీర్చలేక జెసిబిలను అమ్ముకునే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. జెసిబి యూనియన్ అసోసియేషన్ తీర్మానం చేసి ధరలు పెంచినందుకు మండల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెసిబి యూనియన్ ఉపాధ్యక్షులు రేగు కొమురయ్య, ప్రధాన కార్యదర్శి గంధమల్ల నరేష్, కోశాధికారి కొల్లూరి నరేష్, మల్ల బాలరాజ్, మన్యం ప్రకాష్ రెడ్డి, కల్వూరి నరేష్, బుంగ లక్ష్మయ్య, రవ్వ నరేందర్, పడిగం లింగస్వామి, వరికుప్పల నరసింహ, రాజు, జట్ట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి



**తెలంగాణ ముచ్చట్లు :** యాదాద్రి భువనగిరి జిల్లాఅడ్డగూడూరు మండలంలోరఘురామ గార్డెన్స్ లో చౌల్లరామారం గ్రామానికి చెందిన పోగుల నర్సిరెడ్డి చిన్న కుమారుడు పోగుల వెంకటేశ్వర్ రెడ్డి– అశ్విత వివాహ వేడుకల్లో పాల్గొని, అనంతరం మండల కేంద్రంలో ని ఎమ్మార్ గార్డెన్స్ లో లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన అక్కెనపల్లి నర్సయ్య, పారిజాత ల కుమార్తె శ్రావణి వెంకటేష్ ల వివాహ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించిన అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి ఆయన వెంట మాజీ ఎంపీటీసీ బాకీ బాలయ్య, ఖమ్మంపాటి సోమన్న ,అనంతుల దేవంజి, అల్లం వెంకన్న, బెల్లంకొండ యాదయ్య, చింతల శ్రీనివాస్, మందుల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆత్మకూర్ తెలంగాణ జర్నలిస్టుల యూనియన్




**తెలంగాణ ముచ్చట్లు :** ఆత్మకూరు మండల కేంద్రంలో సరస్వతి విద్యాలయం 21 వ వార్షికోత్సవ శుభ సందర్భంగా విద్యావేత్త , సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తౌర్ర విష్ణు ని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల కమిటీ వారిని శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు మాట్లాడుతూ విద్యావేత్త , సామాజిక సేవకులు , ప్రముఖ పారిశ్రామిక వేత్త తౌర్ర విష్ణు చేస్తున్న సేవలను కొనియాడారు . పేద పిల్లలకు తక్కువ ఫీజులతో విద్యను అందించడమే కాకుండా వారికి సంవత్సరానికి బయట అయ్యే ఖర్చులకు కూడా ఆర్థిక సహాయం అందజేస్తున్నారని మరియు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పేద విద్యార్థులకు వస్త్ర దానం లాంటి గొప్ప కార్యక్రమాలు చేస్తున్న మంచి మనసున్న వ్యక్తి తౌర్ర విష్ణు అని అన్నారు . ఎవరికైనా ఆపద ఉంది అని విషయం తెలుస్తే చాలు వారి వంతు సహకారం అందించడానికి వారు ముందు వరసలో వుంటారు . మా జర్నలిస్టులకి కూడా ఎప్పుడూ అండగా వుండే తౌర్ర విష్ణు ఆయూ ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని సరస్వతి విద్యాలయం అనే సామ్రాజ్యాన్ని స్థాపించి ఇక్కడ విద్యని అభ్యసించిన ఎంతోమంది విద్యార్థులను నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారని అలాంటి గొప్ప వ్యక్తులను తయారు చేసిన ఈ సరస్వతి విద్యాలయం అనే దేవాలయం ఇంకో వంద వార్షికోత్సవాలు ఇంతే ఘనంగా జరుపుకోవాలని తౌర్ర విష్ణు కి , ఉపాధ్యాయ బృందానికి శ్రీరామలింగేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాని అన్నారు . ఇక్కడికి విచ్చేసిన పెద్దలకు , ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల కార్యదర్శి పొనగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు దంతూరి సుమలత గౌడ్ , టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ గౌడ్ , టీ జే యూ మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు

# లక్కీ ప్రింటింగ్ ప్రెస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టి జె యు జిల్లా ఉపాధ్యక్షులు నవీన్



**తెలంగాణ ముచ్చట్లు :**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్లో నూతనంగా లక్కీ ప్రింటింగ్ ప్రెస్ నూతనంగా ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొన్న వుదయం దినపత్రిక జిల్లా స్టాఫర్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు సుదగాని నవీన్ గౌడ్. అనంతరం ప్రొప్రైటర్ కె .అశోక్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు.
వారి తో పాటు ఉపేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సారు కొబ్బరికాయలు కొడితే మురిసిపోయిన రైతులు...



**●నేడు ఎండిపోయిన పంట పొలాలను చూసి ఏడుస్తున్న రైతులు.!**

**● మన్నె వారి పంపు గ్రామంలో మోరి నీళ్లతో పొలానికి నీరు పెడుతున్న రైతు.!**

**తెలంగాణ ముచ్చట్లు :** కాలేశ్వరం నుంచి వచ్చే నీరుతో భువనగిరి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని, భువనగిరి నియోజకవర్గంలో వడపర్తి చెక్ డాం దగ్గర కుంకుమ పసుపుతో పూజలు చేసి, కొబ్బరికాయలు కొట్టిన ఎమ్మెల్యే ని చూసి మురిసిపోయిన భువనగిరి నియోజకవర్గ రైతులు, రెండు నెలలు కావస్తున్న సుక్క నీరు లేక ఎడారిగా మారిన భువనగిరి మండల పంట పొలాలు, వడపర్తి, హనుమాపురం, మన్నె వారి పంపు, తాజ్పూర్, గూడూరు రైతుల పంట పొలాలు సగానికి పైగా ఎండిపోయి, నష్టపోతున్న రైతులు ఒకవైపు గిట్టుబాటు ధర రాక, రైతు భరోసా లేక, రైతు రుణమాఫీ కాక, భువనగిరి మండలంలోని ఏ రైతును కలిసిన, అడిగిన వారి కళ్ళల్లో నీళ్లు తప్ప మరొకటి లేదు అని తెలుస్తుంది, అవస్థలు పడుతున్న భువనగిరి నియోజకవర్గ రైతులు మన్నె వారి పంపు గ్రామంలో మోరి నీళ్లతో పొలం తడుపుతున్న రైతులు, ఇట్లాంటి పరిస్థితి పగవాడికి కూడా రావద్దు అంటున్న రైతులు, ప్రజా పాలన ప్రభుత్వం మార్పు తెస్తామని నమ్మ బలికిన నాయకులు రైతులను ఆదుకుంటారా..! నట్టేట ముంచుతారా.!! చూడాలి అంటున్నారు రాజకీయ విశ్లేషకులు

# శివాలయ నిర్మాణానికి విరాళం అందజేత

**తెలంగాణ ముచ్చట్లు :** మండల పరిధిలోని అరూరు గ్రామంలో శివాలయ పునర్నిర్మాణ మహాకార్యానికి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, గ్రామ మాజీ ఉపసర్పంచ్ జక్కుల నరసింహా యాదవ్ జంగమ్మ దంపతులు 50వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఆదివారం శివాలయ పునర్నిర్మాణం, నవగ్రహ ప్రతిష్టాపన, గణపతి విగ్రహావిష్కరణ, ధ్వజస్తంభ నిర్మాణం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జక్కుల నరసింహ యాదవ్ జంగమ్మ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో చేపట్టే ప్రతి మంచి కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని, దేవాలయాలు, పాఠశాలలోని మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహాయసహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని తెలియజేశారు. శివాలయం నిర్మాణానికి విరాళం అందజేయడం తన పూర్వజన్మ సుకృతమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్దన్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీఎన్ రెడ్డి. చిట్టెడి వెంకట్రాంరెడ్డి, చిట్టెడి అభితేజ్ రెడ్డి, బండారు నరసింహారెడ్డి, ఆవుల స్వామి, బండి రవికుమార్, కల్లెం బాల శంకర్, చిలకమర్రి కనకాచారి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
సోమవారం 23-02- 2024


# MRPS మరియు అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేషం ను జయప్రద చేద్దాం ...ఇటుకల



**తెలంగాణ ముచ్చట్లు :** సికింద్రాబాద్ లోని జె బి ఎస్ వద్ద గల డ్రీమ్ ల్యాండ్ గార్డెన్ లో 24/02/ 2025 న ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి మరియు అన్ని అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం జరుగునుఈ సమావేశనికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ అధినేత లిపద్మశ్రీ మంద కృష్ణ మాదిగ లి పాల్గొంటారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా నుండి %వీ౯ూా, మీ౯ూా, ఎ౯ూా , మీ౯ఖీ, వీజుఖీ, మీ౯ఖీ , వీజీఖీ, వీమీా, వీఖవీ , మీా , ౯జ వీజుఖీ% సోషల్ మీడియా మరియు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# నేడు రాజాపేటలో చికెన్ మేళా, ఉచిత గుడ్డు పంపిణీ

**తెలంగాణ ముచ్చట్లు :** ఈ నెల 24 వ తేదీ సోమవారం మండల కేంద్రం రాజాపేటలో చికెన్ మేళా, కోడిగుడ్డు ఉచిత పంపిణి కార్యక్రమం శ్రీ వెంకటేశ్వర ఐచారీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నెమిల నరేష్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన వివరాలు చెబుతూ రాజాపేట మండల కేంద్రంలో ఎస్. బి. ఐ. బ్యాంకు పక్కన స్వాతి చికెన్ సెంటర్ ఎదురుగా 24న, సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు జరగనుందని బర్డ్స్ ఫ్లూ వ్యాధిపై వస్తున్న వదంతులు తిప్పి కొట్టేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నరేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష

**తెలంగాణ ముచ్చట్లు :** రాజపేట మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన వివిధ తరగతుల ప్రవేశ పరీక్ష పీజీ సెట్ -2025 ప్రశాంతంగా ముగిసింది. ప్రవేశ పరీక్ష నిబంధనల ప్రకారం సౌకర్యాల మధ్య విద్యార్థులు ప్రవేశ పరీక్షలో పాల్గొన్నారు. 253 విద్యార్థులకు గాను 232 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో బాలురు 158 మంది, బాలికలు 74 మంది హాజరయ్యారు. 17 మంది బాలురు నలుగురు బాలికలు గైరహాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపర్డెంట్ ఎం. వేణు ప్రసాద్ తెలిపారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ మంత్రి మోత్కుపల్లి, కల్లూరి రామన్న



**తెలంగాణ ముచ్చట్లు :** మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింలు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి లు ఆదివారం వేర్వేరుగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. దుద్దెల్ల సంతోష్ శరణ్య వివాహ వేడుకల్లో పాల్గొని అనంతరం నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, నాయకులు, బంధువులు, కుటుంబ సభ్యులు ఆప్తులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా క్లాసుల సందర్భంగా 1వ తేదీన పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయండి

## – సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు



**తెలంగాణ ముచ్చట్లు :** మార్చి 1, 2 తేదీల్లో భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా క్లాసుల సందర్భంగా 1వ తేదీన సాయంత్రం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు నిచ్చినారు. ఆదివారం సిపిఎం జిల్లా క్లాసులను, బహిరంగ సభను జయప్రదం చేయాలని పిల్లాయిపల్లి గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ నాటి నుండి నేటి వరకు రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, సమస్త వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరము ఉద్యమాలు నిర్వహిస్తు ప్రజల పక్షాన నికరంగా పోరాడుతుందని అన్నారు. పిలాయిపల్లి గ్రామంలో ఆనాడు భూస్వామ్య, ప్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా, రజాకార్లకు వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి కావాలని, గీసేవారికి చెట్టు కావాలని, వెట్టిచాకిరి పోవాలని బక్క చిక్కిన పేదలతో బంధుకూలు పట్టించి పోరాడింది ఎర్రజెండేనని అన్నారు. నేడు పాలకుల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కూడా సిపిఎం అనేక సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. సిపిఎం పార్టీ జిల్లా స్థాయి క్యాడర్ క్లాసులు పిల్లాయిపల్లిలో నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేక సమస్యలపై చర్చించి ప్రజా పోరాటాలను రూపొందించబోతున్నామని, ప్రధానంగా విద్య, వైద్యం, ఉపాధితోపాటు మూసీ ప్రక్షాళన కోసం, గోదావరి జలాల సాధన కోసం, ప్రాజెక్టుల పూర్తి కోసం కూడా ఈ క్లాసులలో చర్చించి పోరాటాలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ క్లాసుల సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొంటున్నారని ఈ సభలో గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, గ్రామ నాయకులు అందెల యాదగిరి, పగిళ్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాహజరత్ సయ్యద్ సాదత్ మీరాన్ షా ఖాదిరి, రహమతుల్లా అలై దర్గా 121 ఉర్స్ ఉత్సవాలు...



**తెలంగాణ ముచ్చట్లు :** దత్ అలీ గూడెం, గ్రామం లోని హజరత్ సయ్యద్ సాదత్ మీరాన్ షా ఖాదిరి, రహమతుల్లా అలై దర్గా 121 గంధం,ఊరేగింపు,దర్గా ముతవల్లి , ఇంటి నుండి భక్తుల నడుమ, భక్తి శ్రద్ధలతో, ప్రారంభమై, కల్మ నాతే షరీఫ్ పఠిస్తు సాదాఅలీగుడా, చౌరస్తా వద్ద ఉన్న దర్గా వరకు చేరుకుంది. అనంతరం దర్గా పై పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న ముత్తవల్లి ఎండి వాజిద్ ఎండి ఇక్బాల్, అనంతరం దర్గాలో ముతపల్లి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మొహమ్మద్ నాసిర్ అలి, మొహమ్మద్ అక్బర్, మొహమ్మద్ వాజిద్, మొహమ్మద్ అన్వర్, మొహమ్మద్ జావిద్ అలీ, మొహమ్మద్ ఇక్బాల్ అలీ, మహమ్మద్ అంజద్, మొహమ్మద్ సాబిర్ అలీ, మహమ్మద్ అస్మత్, మహమ్మద్ బషీర్, మొహమ్మద్ షాకత్ అలీ, మొహమ్మద్ మక్సూద్ అలి, మహమ్మద్ మజీద్, మహమ్మద్ సమీర్, సోహెల్, మొహమ్మద్ సల్మాన్, మహమ్మద్ అమీర్, సోహెల్, మొహమ్మద్ ఇనాయత్, మహమ్మద్ అయాజ్, మహమ్మద్ అర్షద్, మరియు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి : బిజేవైఎం జిల్లా నాయకులు బూర్గు శేఖర్ రెడ్డి

**తెలంగాణ ముచ్చట్లు :** స్థానిక సంస్థల ఎలక్షన్స్ వెంటనే నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా నాయకులు బూర్గు శేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని, అమలు చేసిన హామీలను కూడా అసంపూర్తిగా మిగిలిపోయినాయని విమర్శించారు. కేవలం 12 నెలల్లోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆరోపించారు. సంవత్సరం కాలంగా గ్రామాలలో ప్రజాప్రతినిధులు లేక గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి వచ్చే నిధులు రాక పారిశుద్ధ్య నిర్వహణకు గ్రామపంచాయతీ సిబ్బంది జీతభత్యాలకు సమయానికి రాక కార్మికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని శేఖర్ రెడ్డి చెప్పారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# టోర్నమెంట్ ల వల్ల విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుంది.

- సెజ్ ప్రిన్సిపాల్ సీత మహాలక్ష్మి..
- సెజ్ పాఠశాలలో ఘనంగా తైకాండో టోర్నమెంట్..
- వివిధ పాఠశాలల నుండి పోటీలో పాల్గొన్న విద్యార్థులు..
- విన్నర్స్ కు మెడల్స్ అందజేసిన సెజ్ స్కూల్ ప్రిన్సిపాల్ సీత మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ చైత్ర, ఆక్స్ ఫర్డ్ పాఠశాల ప్రిన్సిపాల్ గీత..



**తెలంగాణ ముచ్చట్లు :** టోర్నమెంట్ ల వల్ల విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని సెజ్ ప్రిన్సిపాల్ సీత మహాలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా సెజ్ పాఠశాలలో మాస్టర్ చరణ్ ఆధ్వర్యంలో తైకాండో టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు పెద్దఎత్తున పోటీలో పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు సెజ్ పాఠశాల ప్రిన్సిపాల్ సీత మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ చైత్ర, ఆక్స్ ఫర్డ్ పాఠశాల ప్రిన్సిపాల్ గీత, మేడిపల్లి మండల దిశ న్యూస్ రిపోర్టర్ రాజకుమార్ మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమం లో 10 పాఠశాలకు సంబంధించి 180 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెజ్ పాఠశాల ప్రిన్సిపాల్ సీత మహాలక్ష్మి మాట్లాడుతూ ఇవిధమైన కార్యక్రమాల వల్ల పిల్లలకు మనిసిక ఉల్లాసం, శారీరకంగా దృఢత్వం, ఆత్మవిశ్వసం మెండుగా వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా ఏర్పాటు చేసిన తైకాండో మాస్టర్ చరణ్ ను అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తైకాండో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సుదీర్, పలువురు తైకాండో మాస్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్లో ఎస్సీ హాస్టల్స్ మధ్య క్రీడల పోటీలు



**తెలంగాణ ముచ్చట్లు :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎస్సీ హాస్టల్ వార్డెన్ మాణిక్యరావు ఆధ్వర్యంలో ఏ ఎస్ ఓ వినయ్ సారధ్యంలో మేడ్చల్ జిల్లా ఎస్సీ హాస్టల్స్ మధ్య క్రీడల పోటీలు నిర్వహించారు. ఈ క్రీడలు పోటీలకు ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్, ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొరుబోతు నాగరాజు విచ్చేసి క్రికెట్ మ్యాచ్ ఆడుతున్న హాస్టల్ విద్యార్థులకు టీ షర్టు ఇవ్వడం జరిగింది. క్రికెట్ టోర్నమెంట్ లో బహదూర్ పల్లి టీం ఫస్ట్ ప్రైజ్ గెలుచుకోగా, ఇండోర్ గేమ్స్ చెస్ క్యారమ్స్, వాలీబాల్, రేపు ఎల్లుండిలోగా పూర్తి చేస్తామని వార్డెన్ తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఎస్సీ హాస్టల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న దొంతిరి హరి శంకర్ రెడ్డి దంపతులు



**తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ జాతిపిత బాపు కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మించిన దివ్య మందిరం యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అని మాజీ కార్పొరేటర్ దొంతి హరిశంకర్ రెడ్డి అన్నారు భక్తులు మరియు బిఆర్ఎస్ అభిమానులు శ్రీ లక్ష్మినరసింహ స్వామిపై అభిమానంతో ఇచ్చిన బంగారం తో ఏర్పాటు చేసిన బంగారు విమాన గోపురం మహా అద్భుతం వేద మంత్రాల సాక్షి గా పూజ నిర్వహించి ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ జాతికి అంకితం చేసారు. ఇట్టి పవిత్ర కార్యక్రమంలో ధాత గా పీర్జాదిగూడ 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి సతీ సమేతంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకొని కృపకు పాత్రులు అయ్యారు.

# పంట పొలాలకు సాగునీరు విడుదల చేయాలి

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తెలంగాణ ముచ్చట్లు : :** దేవరుప్పుల మండలంలో పలు గ్రామాల్లో ఎండిపోతున్న పంటలకు సాగునీరు అందించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు పలు గ్రామాల రైతులు ఫిర్యాదు చేశారు రైతుల ఫిర్యాదు మేరకు స్పందించి నీటి పారుదల అధికారీ జనగాం ఎస్సీ కి ప్రత్యేకంగా ఫోన్ చేసి రెండు రోజుల్లో పంట నీరు అందజేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కోరారు. పంట పొలాలు ఎండిపోకుండా నీరు వెంటనే విడుదల చేయాలని తెలిపారు. రైతులు బాగుంటేనే మనం బాగుంటామని రైతును రారాజు చేయడమే లక్ష్యమని అన్నారు.

# గ్రాడ్యుయేషన్ డే నిర్వహించిన సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాల

## పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులు





**తెలంగాణ ముచ్చట్లు :** వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని సెయి%శీ%ట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాలో శనివారం నాడు గ్రాడ్యుయేషన్ డే ను పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ మహమ్మద్ ఇస్మాయిల్, డాక్టర్ జహాన్ నారా పాల్గొన్నారు.అతిథిగా రెవరెండ్ డెన్నిస్ భాస్కర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రైమరీ విద్యలో దృఢంగా తయారవుతేనే ప్రాథమిక, ఉన్నత విద్యలో విద్యాభ్యాసం తేలిక అవుతుందన్నారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ ప్రైమరీ విద్యను అభ్యసించిన విద్యార్థిని విద్యార్థులకు ఇప్పుడు ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతికి వెళ్లిన వారికి ఇది ఒక గొప్ప రోజు అని అన్నారు. ప్రీ ప్రైమరీ స్కూల్లోని సిబ్బంది విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు ఇది ఒక మైలురాయి అని అన్నారు. గ్రాడ్యుయేషన్ డే నిజంగా అబ్బాయిలకు అమ్మాయిలకు మాత్రమే కాకుండా తల్లిదండ్రులకు కూడా ఒక ఉత్తేజ కరమైన రోజు అన్ని గుర్తు చేశారు. ఇది పాఠశాల జీవితానికి కొత్త ఆరంభని సూచిస్తుందని ఆమె అన్నారు. విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయులకు కృతజ్ఞతతో ఉండాలని ఆమె సూచించారు. గ్రాడ్యుయేషన్ డే ప్రైమరీ విద్యను ముగించుకున్న విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రైమరీ ఎల్ కేజీ యూకేజీ విద్యార్థుల నృత్య ప్రదర్శన తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్

**తెలంగాణ ముచ్చట్లు :** దేవరుప్పుల మండలం బోడబండ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూక్యా సజ్జన్-మంజుల కూతురు అనుష-శ్రీనుల వివాహవేడుకలలో పాల్గొని నూతన వధూవరులను అక్షంతలతో ఆశీర్వదించిన దేవరుప్పుల మండల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్,వారి వెంట మాజీ మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య మల్లేష్,చింత ఐలయ్య,తోటకూరి రమేష్,రాసాల మల్లయ్య,రాసాల ఐలయ్య,పులిగిల్ల సోమ నరసయ్య,గోడిశాల శ్రీను,తోటకూరి మహేష్,కారుపోతుల సురేష్,తోటకూరి రాములు,కునుసోతు రాములు,భూక్య మల్లేష్,దాసు,శంకర్,తదితరులున్నారు.



# కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం తగదు

**తెలంగాణ ముచ్చట్లు :** ఫిబ్రవరి 23 ప్రతినిధి మోటకొండూరు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేశానని ఎలాంటి కారణం చూపకుండా తనను పార్టీ నుండి సస్పెండ్ చేయడం తగదని పార్టీ పెద్దలు పునరాలోచించి తనపై సస్పెన్షన్ ఎత్తివేయాలని మోటకొండూరు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి ఒక ప్రకటన లో అభ్యర్థించారు.నేను ఏలాంటి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడలేదని, పార్టీ ఆదేశాలను గౌరవిస్తూ గత 40 సంవత్సరాలుగా మా తండ్రి అనంతుల ఎల్లారెడ్డి కాలం నుండి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ కోరకు పనిచేశామని,కాంగ్రేసు పార్టీ కోసమే పని చేస్తామని తెలిపారు.ఇటీవల ఇతర పార్టీల నుండీ కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చినవారికి పెద్ద పీట వేయడం జీర్ణించుకోలేక అధిష్టానానికి పిర్యాదు చేసినట్లు తెలిపారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సినిమా



## మహేష్ మేనకోడలు ఎంత అందంగా ఉందో చూశారా.. ?

సూపర్ స్టార్ మహేష్ బాబు క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. చాలా కాలంగా ఆయన సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. చివరిసారిగా గుంటూరు కారం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న మహేష్.. ఇప్పుడు పూర్తిగా రాజమౌళి సినిమా కోసమే టైమ్ కేటాయించారు. కొన్ని నెలలుగా ఈ మూవీ కోసం ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు. అలాగే అటు తన లుక్ సైతం మార్చేశారు. ఇటీవలే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ అయ్యింది. ఆఫ్రికన్ అడువుల నేపథ్యంలో అడ్వెంచర్ థ్రిల్లర్ డ్రామాగా వస్తున్న ఈ చిత్రాన్ని హాలీవుడ్ స్థాయిలో రూపొందించనున్నారు జక్కన్న. దీంతో ఈ ప్రాజెక్ట్ పై మరింత హైప్ నెలకొంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక అప్డేట్ రానుంది. ఇదంతా పక్కన పెడితే తాజాగా మహేష్ మేనకోడులు ఫోటోస్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి.మహేష్ బాబు అక్క మంజుల సైతం తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. ఇప్పటివరకు ఆమె ఎన్నో చిత్రాల్లో కీలకపాత్రలు పోషించింది. తాజాగా మంజుల ఘట్టమనేని కూతురు..మహేష్ బాబు మేనకోడలు జాహ్నవి స్వరూప్ ఫోటోస్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ఆ అమ్మాయి అచ్చం హీరోయిన్ లా కనిపిస్తుంది. సుధీర్ బాబు తనయుడు చరిత్ తో కలిసి జాహ్నవి ఉన్న ఫోటో ఇప్పుడు నెట్టింట తెగ చక్కర్లు కొడుతుంది. ఆ ఫోటోలో జాహ్నవి, చరిత్ ఇద్దరూ ఎంతో అందంగా కనిపిస్తున్నారు. అంతకు ముందు తల్లిదండ్రులతో కలిసి ట్రెడిషనల్ వేర్ లో జాహ్నవి కనిపిస్తున్న ఫోటోస్ స్పెషల్ అట్రాక్షన్ అవుతున్నాయి.మహేష్ సోదరి మంజుల ఘట్టమనేని అనేక చిత్రాల్లో నటించింది. రామ్ చరణ్ నటించిన ఆరెంజ్ సినిమాలో హీరో అక్కగా కనిపించింది. అలాగే నిర్మాతగానూ రాణిస్తున్నారు. సొంతంగా ప్రొడక్షన్ హౌస్ స్టార్ట్ చేసి పోకిరి సినిమాకు సహనిర్మాతగా వ్యవహరించారు. అటు వ్యాపార రంగంలోనూ రాణిస్తున్నారు మంజుల. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్. సొంతంగా యూట్యూబ్ ఛానల్ ఓపెన్ చేసి ఫ్యామిలీ విషయాలను పంచుకుంటారు.



## పొట్ట గుట్టలా ఉన్నా కరిగిపోవాల్సిందే..



అంజీర్ (అత్తిపండ్లు) లో ఎన్నో పోషకాలతోపాటు.. ఔషధ గుణాలు దాగున్నాయి.. ఇవి ఆరోగ్యానికి మేలు చేయడంతోపాటు అనేక వ్యాధులను నివారిస్తాయి.. అంతేకాకుండా ఊబకాయాన్ని దూరం చేసి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.. అయితే.. అందరూ ఇష్టపడి తినే ఈ అంజీర్‌లో అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.. అంజీర్ పండులో ఫైబర్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ %ఖ%, విటమిన్ %దీ%6 వంటి పోషకాలు ఉన్నాయి. వాటిని అలాగే తినడం కంటే, రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం ఖాళీ కడుపుతో తినడం మరింత ప్రభావవంతంగా ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.అంజీర్ (అత్తిపండ్లు) క్రమం తప్పకుండా తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలకు వీడ్కోలు చెప్పవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అంజీర్ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండి..

అంజీర్ ఆరోగ్య ప్రయోజనాలు..జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: మలబద్ధకంతో బాధపడేవారికి నానబెట్టిన అంజీర్ పండ్లను తినడం కూడా ప్రభావవంతంగా ఉంటుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది ప్రేగు కదలికలను సులభతరం చేసి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం వంటి సమస్యలను తొలగిస్తుంది.అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది: అధిక రక్తపోటును నియంత్రించడానికి పొటాషియం చాలా అవసరం. ఈ నానబెట్టిన అంజీర్ పండ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది.. ఉదయం తీసుకుంటే, అవి అధిక రక్తపోటును నియంత్రిస్తాయి.

చర్మ ఆరోగ్యానికి మంచిది: అంజీర్ పండ్లలో చర్మ ఆరోగ్యానికి చాలా అవసరమైన విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ ఎ పుష్కలంగా ఉంటాయి. ఈ నానబెట్టిన అంజీర్ పండ్లను తినడం వల్ల చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, ప్రకాశవంతమైన చర్మాన్ని పొందడానికి సహాయపడుతుంది.

ఎముకలను బలపరుస్తుంది: అంజీర్ పండ్లలో కాల్షియం, భాస్వరం పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎముకలు బలపడతాయి.రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: నానబెట్టిన అంజీర్ పండ్లు మధుమేహ వ్యాధిగ్రస్తులకు అనేక ప్రయోజనాలను అందిస్తాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. ఈ పండులో అబ్సిసిక్ ఆమ్లం, మాలిక్ ఆమ్లం, క్లోరోజెనిక్ ఆమ్లం వంటి సమ్మేళనాలు ఉంటాయి.. ఇవి రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. గుండె ఆరోగ్యానికి మంచిది: అంజీర్‌లోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: శరీర బరువును నియంత్రించుకోవాలనుకునే వారు ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తినడం మంచిది. అందువల్ల, మీరు అంజీర్ పండ్లను మీ ఆహారంలో భాగంగా చేసుకోవచ్చు. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

## సకాలంలో బిల్లులు చెల్లించినప్పటికీ క్రెడిట్ స్కోరు తగ్గుతుందా?




చాలా సార్లు, బిల్లులు సకాలంలో చెల్లించినప్పటి, క్రెడిట్ స్కోరు పడిపోతుంది. ఇది ఎందుకు జరుగుతుందో అర్థం కాదు. సకాలంలో చెల్లింపులు చేసినప్పటికీ మీ క్రెడిట్ స్కోరు పడిపోవడానికి కొన్ని ముఖ్యమైన కారణాలు ఏంటో తెలుసుకుందాం.అధిక క్రెడిట్ వినియోగ నిష్పత్తి:

మీ క్రెడిట్ స్కోరు తరచుగా క్రెడిట్ వినియోగ నిష్పత్తి ద్వారా ప్రభావితమవుతుంది. ఈ నిష్పత్తి మీకు అందుబాటులో ఉన్న మొత్తం క్రెడిట్‌లో మీరు ఎంత ఉపయోగిస్తున్నారో చూపిస్తుంది. దీనిని 30% లోపు ఉంచాలి. మీరు మీ క్రెడిట్ కార్డ్ లిమిట్ మొత్తాన్ని ఉపయోగిస్తున్నా లేదా భారీ బకాయిలను మోస్తున్నా, మీరు ఆర్థిక ఒత్తిడిలో ఉన్నారని బ్యాంకులకు తెలిసిపోతుంది. తద్వారా మీ స్కోర్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుంది.ఇటీవలి కొత్త క్రెడిట్ దరఖాస్తులు:మీరు క్రెడిట్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడల్లా అది మీ క్రెడిట్ నివేదికపై ప్రభావం పడుతుంది. అందే పదేపదే దరఖాస్తు చేసుకున్నప్పుడు అది రిజెక్ట్ అయితే కూడా స్కోర్ తగ్గుతుంది. ఇది మీ స్కోర్‌ను తాత్కాలికంగా తగ్గిస్తుంది. మీరు మరిన్ని అప్పులు తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారని మరిన్ని దరఖాస్తులు సూచిస్తున్నాయి. దీని వలన బ్యాంకులు మిమ్మల్ని ప్రమాదకర రుణగ్రహీతగా పరిగణించవచ్చు.

ఇతర ఖాతాలలో ఆలస్య చెల్లింపులు:కొన్ని బిల్లులు సకాలంలో చెల్లించినప్పటికీ, మీరు ఇతర క్రెడిట్ కార్డులు లేదా రుణాలపై చెల్లింపులను మిస్ అయితే మీ మంచి చెల్లింపు చరిత్ర వృధా కావచ్చు. క్రెడిట్ స్కోరింగ్ మోడల్ మీ మొత్తం క్రెడిట్ ప్రొఫైల్‌ను పరిగణనలోకి తీసుకుంటుంది. అందుకే ఒక్క ఆలస్య చెల్లింపు కూడా స్కోరులో గణనీయమైన తగ్గుదలకు దారితీస్తుంది.

పాత క్రెడిట్ ఖాతాలను మూసివేయడం:పాత ఖాతాలను మూసివేయడం వల్ల మీ ఖాతా సగటు వయస్సు తగ్గడమే కాకుండా మీ మొత్తం క్రెడిట్‌ను కూడా తగ్గిస్తుంది. మీ స్కోర్‌ను మరింత దెబ్బతీస్తుంది. మంచి క్రెడిట్ ఖాతాలను ఉంచడం, పాత ఖాతాలను తెరిచి ఉంచడం వల్ల బలమైన క్రెడిట్ ప్రొఫైల్‌ను నిర్మించడంలో సహాయపడుతుందని గుర్తించుకోండి.

తప్పుడు సమాచారం: సరికాని ఖాతా రిపోర్టింగ్ మీ క్రెడిట్ స్కోర్‌ను తగ్గించవచ్చు. మీరు మీ క్రెడిట్ నివేదికను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి. అలాగే ఏదైనా తప్పు జరిగితే మీరు వెంటనే క్రెడిట్ బ్యూరోను సంప్రదించి దాన్ని సరిదిద్దుకోవాలి.

## 8 ఏళ్ల పగ తీర్చిన కోహ్లీ.. కట్‌చేస్తే..




ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా జరిగిన రెండో మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో, 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో 180 పరుగుల ఓటమికి ఆ జట్టు ప్రతీకారం తీర్చుకుంది. ఆదివారం దుబాయ్‌లో జరిగిన మ్యాచ్‌లో పాకిస్తాన్ 241 పరుగులు చేసింది. భారత్ 42.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. భారత్ తరపున విరాట్ కోహ్లీ అజేయంగా 100, శ్రేయాస్ అయ్యర్ 56, శుభ్‌మాన్ గిల్ 46 పరుగులు సాధించారు. కుల్దీప్ యాదవ్ 3 వికెట్లు, హార్దిక్ పాండ్యా 2 వికెట్లు పడగొట్టారు. పాకిస్తాన్ తరపున సౌద్ షకీల్ 62, మహ్మద్ రిజ్వాన్ 46 పరుగులు చేశారు. అబ్రార్ అహ్మద్, షాహీన్ షా అఫ్రిది తలా ఒక వికెట్ పడగొట్టారు.

వన్డేల్లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన భారత బౌలర్‌గా విరాట్ 158 క్యాచ్‌లు అందుకున్నాడు. ఇన్నింగ్స్‌లో 15వ పరుగు చేసిన వెంటనే అతను 14,000 వన్డే పరుగులను వేగంగా పూర్తి చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన మూడో ఆటగాడిగా కోహ్లీ నిలిచాడు. అతను 27,483 పరుగులు చేసిన ఆస్ట్రేలియాకు చెందిన రికీ పాంటింగ్‌ను అధిగమించాడు.

భారతదేశ విజయానికి ఇద్దరు వీరులు..విరాట్ కోహ్లీ: కోహ్లీ సెంచరీ ఇన్నింగ్స్ ఆడాడు. విరాట్ కోహ్లీ 111 బంతుల్లో 100 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. రోహిత్ శర్మ ఔట్ అయిన తర్వాత అతను బ్యాటింగ్ కు వచ్చి భారత ఇన్నింగ్స్ ను కొనసాగించాడు. విరాట్ అబ్రార్ ఓవర్లను ఓపికగా ఆడి, త్వరగా పరుగులు సాధించాడు. కుల్దీప్ యాదవ్: 3 వికెట్లు పడగొట్టాడు. డెత్ ఓవర్లలో బ్యాట్స్‌మెన్ పరుగులు రాబట్టకుండా ఆపాడు. కుల్దీప్ 3 వికెట్లు పడగొట్టాడు. డెత్ ఓవర్లలో సల్మాన్ ఆఘా, షాహీన్ అఫ్రిది, నసీమ్ షా వికెట్లను అతను పడగొట్టాడు. దీని కారణంగా, పాకిస్తాన్ జట్టు డెత్ ఓవర్లలో ఎక్కువ పరుగులు చేయలేకపోయింది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA, Printed at Amulya Publications and Printers Graphics, H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda, 506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor: BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in